EVENING EDITION

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

4 PM | బుధవారం | 20-08-2025 | పేజీలు: 02





# నిలిచిపోయిన ఇంటర్నెట్ సేవలు




రామంతాపూర్ ఘటనతో.. విద్యుత్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ పరిధిలో యమపాశాలుగా మారిన ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను తొలగిస్తున్నారు. కేబుల్ వైర్ల తొలగింపుపై నగరంలో పది రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కరెంట్ స్తంభాలపై టీవీ కేబుల్ వైర్లు, ఫైబర్ నెట్‌వర్క్ వైర్లు అడ్డగోలుగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్తంభాలపై ఉన్న వైర్లను తొలగిస్తున్నారు అధికారులు. నిన్నటి నుంచి విద్యుత్ స్తంభాలపై ఉన్న వేలాది కేబుల్ వైర్లను, ఫైబర్ నెట్‌వర్క్ వైర్లను తొలగిస్తున్నట్లు చెప్పారు. దీంతో కేబుల్, ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం నాటికి కేబుల్స్ తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ



ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ ఏర్పాటును వేగవంతం చేయాలని విద్యుత్ శాఖకు తెలంగాణ సర్కార్ ఆదేశించింది. కేబుళ్ల తొలగింపు కేబుల్ ఆపరేటర్లు, ఫైబర్ నెట్ సంస్థ యజమానులు ఆందోళనకు దిగారు. కేబుళ్లు ఇలానే తొలగిస్తే.. హైదరాబాద్ నగరమంతా ఇంటర్నెట్ సేవలు ఆపేస్తామని హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌లో ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం: వినియోగదారుల ఆందోళన టీజీఎస్‌పీడీసీఎల్ హైదరాబాద్‌లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్‌ను తొలగించడం వల్ల నగరంలో "ఫైబర్ టు హోమ్" కనెక్టివిటీ తీవ్రంగా ప్రభావితమైంది. దీని ప్రభావంతో వేలాది మంది హోమ్ బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు ఇంటర్నెట్ సేవలకు దూరమయ్యారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్‌ను విచక్షణ లేకుండా కత్తిరించడం వల్ల ఈ సమస్య తలెత్తినట్టు తెలుస్తోంది. ఇంటర్నెట్ కేబుల్స్ విద్యుత్ సరఫరాతో సంబంధం లేకపోయినా, ఈ చర్యలు విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం తీసుకున్నట్టు చెప్పబడుతోంది. అయితే, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా దీన్ని తప్పుబడుతోంది. "ఇలాంటివి విద్యుత్ మౌలిక వసతులకు సంబంధం లేని కేబుల్స్" అని పేర్కొంటూ, ఇటువంటి విచక్షణారహిత చర్యల నుంచి దూరంగా ఉండాలని విద్యుత్ శాఖను కోరింది.ప్రస్తుతం సంబంధిత శాఖలు సమస్యను తొలగించేందుకు, సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఇంటర్నెట్ డౌన్ కావడం వల్ల అనేక కీలక సేవలు నిలిచిపోయాయి. ముఖ్యంగా జియో, ఎయిర్‌టెల్ ఫైబర్ సేవలకు చెందిన సుమారు 40,000 మంది వినియోగదారులు ఈ అంతరాయంతో బాధపడుతున్నారు.



## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి

ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై ఇవాళ దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఆ అటాక్ జరిగింది. తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.



## యూరియా కొరతపై కేటీఆర్ ఆగ్రహం

రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ చోట చెప్పులు లైన్లో పెడితే మరోచోట ఆధార్ కార్డులు ఇంకో చోట పట్టాదార్ పాస్‌బుక్కులు ఉంచుతున్నారని.. ఎండలేదు, వాన లేదు, తెలంగాణలో ఏ మూలకు పోయినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయని తెలిపారు. కోడికూయక ముందే రైతన్న ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నాడని తెలిపారు. ఒక్క బస్తా కోసం పడిగాపులు గాస్తున్నాడని పేర్కొన్నారు. పదేళ్లలో ఎన్నడన్నా చూసినమా ఇంతటి దైన్యం ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణలో మళ్లీ "ఆనాటి రోజులు" తెచ్చింది అసమర్థ రేవంత్ సర్కారు అని మండిపడ్డారు. ముందుచూపు కరువై, అన్నదాతను అరిగోసలు పెడుతోందని విమర్శించారు.

## 6 వేల విద్యార్థి వీసాలు రద్దు చేసిన అమెరికా




తమ దేశ చట్టాలను ఉల్లంఘించినందుకే రద్దు చేసినట్టు ప్రకటించిన అమెరికా విదేశాంగ శాఖ. మద్యం సేవించి వాహనం నడపడం, ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాలు పంచుకోవడం లాంటివి చేసిన వారి వీసాలను రద్దు చేసినట్టు ప్రకటించిన విదేశాంగ శాఖ. అందులో 4000 మంది వీసాలు చట్టాన్ని ఉల్లంఘించినందుకు, మరో 300 మంది వీసాలు ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు ఉన్నందుకు రద్దు చేశామని స్పష్టత ఇచ్చిన ట్రంప్ ప్రభుత్వం. జనవరి నుండి నిలిపివేసిన వీసా అపాయింట్మెంట్లు జూన్ నుండి ప్రారంభించి, అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలు "పబ్లిక్ మోడ్" లో ఉంచాలని ఆదేశించిన అమెరికా విదేశాంగ శాఖ.

## కరెంట్ స్తంభాలపై అవి వెంటనే తొలగించాల్సిందే.. భట్టి విక్రమార్క



ఇటీవల శ్రీకృష్ణాష్టమి సందర్భంగా హైదరాబాద్ రామంతాపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో తీవ్ర విషాదం నెలకొన్న సంగతి తెలిసిందే. కరెంట్ షాక్‌తో మొత్తం ఆరుగురు ప్రాణాలు పోవడం పండగ వేళ సంచలనంగా మారింది. అయితే ఈ ఘటనపై విద్యుత్ శాఖ.. రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. రామంతాపూర్ విద్యుత్ షాక్ ఘటనకు కారణం.. రోడ్డుకు అడ్డంగా వేసిన కేబుల్ వైర్లు.. కరెంటు తీగలపై పడటంతోనే ప్రమాదం చోటు చేసుకుందని వెల్లడించింది. దీనికి సంబంధించి విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) తెలంగాణ ప్రభుత్వానికి రిపోర్ట్‌ను అందించింది. ఈ దుర్ఘటన మరిచిపోక ముందే తాజాగా మళ్లీ హైదరాబాద్‌లోనే మరో సంఘటన చోటు చేసుకుంది. పాతబస్తీలోని బండ్లగూడ రోడ్డు వద్ద వినాయకుడి విగ్రహాన్ని మండపానికి తీసుకెళ్తుండగా.. విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలోనే ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క .. సంచలన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న కరెంట్ స్తంభాలపై ఉన్న కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ కనెక్షన్లు పొందుతున్న వారిని గుర్తించి తక్షణమే వారికి విద్యుత్ సరఫరా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## ప్రియాంక చోప్రా హాట్ స్టిల్స్




సినీరంగంలో ఆమె అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్లలో ఒకరు. ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండానే నటనపై ఆసక్తితో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. దశాబ్దాల పాటు బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేసింది. ఇప్పుడు అలియా భట్, దీపికా పదుకొనే, రష్మిక మందన్నా పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ సైతం దశాబ్దాలపాటు బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేసింది. హిందీ సినిమాలో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. ఇటీవల కల్కి 2898 ఏడీ సినిమా కోసం దీపికా పదుకొనె రూ.20 కోట్లు, పఠాన్ సినిమాకు రూ.15 కోట్లు పారితోషికం తీసుకుంది. కానీ గత నాలుగేళ్లుగా బాలీవుడ్ ఇండస్ట్రీకి దూరంగా ఉన్నప్పటికీ ఆమె పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే హీరోయిన్. ప్రస్తుతం ఆమె వయసు 43 సంవత్సరాలు. ఆమెకు కూతురు సైతం ఉంది. కానీ ఇప్పటికీ ఆమె ఒక సిరీస్ కోసం రూ.41 కోట్లు.. సినిమాకు రూ.30 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుంది. ఆమె మరెవరో కాదు.. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా. ఈరోజు ఆమె పుట్టినరోజు. గతంలో ఆమె అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం నటించిన సిటాడెల్ సిరీస్ కు రూ.41 కోట్లు తీసుకుంది.



## ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద..

ఎగువ కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని ప్రాజెక్టులుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. కాళేశ్వరం దగ్గర గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మేడిగడ్డ బ్యారేజి 85 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో 9,02,550 క్యూసెక్కులుగా ఉంది. వరద ప్రవాహం పెరగడంతో నాగార్జున సాగర్ వద్ద 26 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4.10 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 4.06 లక్షల క్యూసెక్కులగా ఉంది. నీటి సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 294.55 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 584.20 అడుగులుగా ఉంది.

## నెల్లూరు రౌడీ షీటర్ శ్రీకాంత్ ప్రియురాలు అరుణ అరెస్టు



నెల్లూరు రౌడీ షీటర్ శ్రీకాంత్ ప్రియురాలు నిడిగుంట అరుణను పోలీసులు అరెస్టు చేశారు. అద్దంకి సమీపంలో ఆమెను అదుపులోకి తీసుకుని కోవూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. కోవూరులో ఓ ప్లాట్ యజమానిని బెదిరించిన కేసులో ఆమెను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. జగన్ ప్రభుత్వ హయాంలో రౌడీ షీటర్ శ్రీకాంత్ సహకారంతో అరుణ పలు సెటిల్‌మెంట్లు, నేరాలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం కూడా సీఐకి ఫోన్ చేసి అరుణ బెదిరించారని వార్తలు వచ్చాయి. హోం శాఖ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నానని చెప్పి ఆమె బెదిరింపులకు పాల్పడ్డారని సమాచారం. కాగా, అరెస్టుకు ముందు కూడా అరుణ సోషల్‌మీడియాలో కీలక పోస్టు చేశారు. అక్రమ అరెస్టు థ్యాంక్యూ అందరికీ అని పోస్టు చేశారు. ఆ పోస్టు కంటే ముందు కూడా తన అరెస్టుపై అరుణ ఒక పోస్టు చేశారు. ఒకవైపు చంపుతారనే వార్తలు వస్తున్నాయి.. మరోవైపు అరెస్టు చేస్తారనే వార్తలు వస్తున్నాయని అరుణ తెలిపారు. ఇకపై తనకు ఎవరూ కాల్ చేయవద్దని సూచించారు. ఏ మీడియా ముందుకు రాలేనని, తన ఫోన్‌ను ఆఫ్ చేస్తున్నానని పేర్కొన్నారు. తప్పు చేయకపోయినా శిక్షలు వేయాలని చూస్తున్న సమాజంలో ఉన్నందుకు సిగ్గుపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఘోర రోడ్డు ప్రమాదం.. 71 మంది మృతి

అఫ్గానిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. ఏకంగా 71 మంది మృతి చెందారు. ఆఫ్ఘనిస్తాన్ పశ్చిమ హెరాత్ ప్రావిన్స్‌లోని గుజారా జిల్లాలో మంగళవారం రాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఆఫ్ఘన్ వలసదారులతో వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి.. ట్రక్కు, బైక్ లను ఢీకొట్టింది. దీంతో భారీగా మంటలు చెలరేగాయి. బస్సులో ప్రయాణిస్తున్నవారితోపాటు ట్రక్కులో ఇన్న ఇద్దరు, బైక్ పై ఉన్న ఇద్దరితో సహా మొత్తం 71 మంది ప్రాణాలు కోల్పోయారని స్థానిక అధికారి మొహమ్మద్ యూసుఫ్ సయీది తెలిపారు. మరణించినవారిలో 17 మంది చిన్నారులు కూడా ఉన్నారని చెప్పారు. చాలా మంది మంటల్లో చిక్కుకుని కాలిపోవడంతో వారిని గుర్తించడం కష్టంగా మారిందని తెలిపారు. బాధితులను ఇరాన్ నుండి బహిష్కరించబడిన ఆఫ్ఘన్ జాతీయులుగా గుర్తించారు. వారు ఇస్లాం ఖాలా సరిహద్దు క్రాసింగ్ ద్వారా దేశంలోకి ప్రవేశించి రాజధాని కాబూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM



# ఓటిటిలో 'వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీసెంట్ గా నటించిన లేటెస్ట్ సినిమానే "హరిహర వీరమల్లు". భారీ బడ్జెట్ తో తెరకెక్కించిన ఈ సినిమా ఊహించని విధంగా ఫ్లాప్ అయ్యింది. అయితే ఆ థియేట్రికల్ రన్ తర్వాత ఓటిటిలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన ఈ చిత్రం ఒక్క కన్నడ మినహా మిగతా భాషల్లో అందుబాటులోకి వచ్చింది. అయితే ఓటిటి ఆడియెన్స్ కి మాత్రం ఈ సినిమా ట్విస్ట్ ఇచ్చింది అని చెప్పాలి. సినిమాలో చాలా వరకు సీన్స్ ని మేకర్స్ తీసేసారు. అంతే కాకుండా క్లైమాక్స్ ని కూడా అసుర హననం సాంగ్ తోనే ఎండ్ చేసేసారు. బాబీ డియోల్, పవన్ కళ్యాణ్ పై సన్నివేశాన్ని కూడా తొలగించారు. దీనితో సోషల్ మీడియాలో మాత్రం కొంచెం భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# మాళవిక మోహన్ హాట్ స్టిల్స్

ఒక్క సినిమా ఒకే ఒక్క సినిమా హిట్ అయితే చాలు ఓవర్ నైట్ స్టార్స్ గా మారిపోతుంటారు హీరోయిన్స్ చాలా మంది ఇప్పుడు టాలీవుడ్ లో సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.తెలుగు సినిమా స్థాయి రోజు రోజుకు పెరిగిపోవడంతో పరాయి బాషల నుంచి కూడా హీరోయిన్స్ మన దగ్గర సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో చాలా మంది భామలు టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వారిలానే ఇప్పుడు ఓ భామ కూడా టాలీవుడ్ లోకి స్ట్రాంగ్ ఎంట్రీ ఇస్తుంది. ఇదిలా ఉంటే మాళవిక మోహన్ ముందుగా విజయ్ దేవరకొండ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇవ్వాల్సింది.



## కూకట్‌పల్లి మైనర్ బాలిక హత్య

# కేసులో కీలక పరిణామం

## బాలిక శరీరంపై 20 కత్తిపోట్లు

హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో మైనర్ బాలిక హత్య కేసు రాష్ట్రాన్ని కుదిపేసింది. పొట్టకూటి కోసం నగరానికి వచ్చిన బాలిక తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిలింది. బాలిక ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో దుండుగులు ఇంట్లోకి చొరబడి హత్య చేసినట్లుగా తెలుస్తోంది. తాజాగా ఈకేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు.. మృతి చెందిన బాలిక నివాసం ఉంటున్న బిల్డింగ్‌లోనే నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. చనిపోయిన మైనర్ బాలిక కుటుంబం నివాసం ఉంటున్న బిల్డింగ్‌లోనే సంజయ్ అనే యువకుడు అద్దెకు ఉంటున్నాడు. అయితే బాలిక హత్య తర్వాత సంజయ్ అక్కడక్కడే అనుమానాస్పందగా తిరుగుతుండటంతో.. అనుమానం వచ్చిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అలానే పోస్టుమార్టం రిపోర్టులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బాలిక శరీరంపై సుమారు 20 వరకు కత్తిపోట్లు ఉన్నట్లు నివేదికలో తెలిసింది. బాలిక శరీరం మీద మొత్తం 20 వరకు కత్తిగాట్లు ఉన్నాయని.. ఒక చిన్న పదునైన ఆయుధం వాడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాలిక మెడ దగ్గర 14 వరకు అలానే పొట్ట దగ్గర 7 కత్తిపోట్లు ఉన్నట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైందని తెలిపారు. దుండుగుడు అత్యంత కిరాతకంగా.. చాలా పదునైన ఆయుధంతో బాలికను పొడిచాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం 5 టీములు ఈ కేసు కోసం పని చేస్తున్నాయని.. ఇద్దరిని అనుమానితులుగా గుర్తించి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. హత్య జరిగిన ఇంటికి సంబంధించిన సీసీ ఫుటేజ్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. బాలిక తల్లిదండ్రులైన వెంకటేష్, రేణుక దంపతులు తమ ముగ్గురు పిల్లలతో కలిసి బతుకుదెరువు కోసం కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌కు వలస వచ్చారు. వారు కూకట్‌పల్లిలో నివాసం ఉంటున్నారు. వెంకటేష్ బైక్ మెకానిక్ కాగా.. అతడి భార్య రేణుక ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ సోమవారం ఉదయం వారి పనులకు వెళ్లడంతో.. వారి 12 ఏళ్ల కూతురు సహస్ర ఇంటి వద్ద ఒంటరిగా ఉంది. మధ్యాహ్నం 12:30 గంటల ప్రాంతంలో వెంకటేష్ ఇంటికి వచ్చి చూసే సరికి అతడి కుమార్తె రక్తపు మడుగులో పడి ఉండటం చూసి షాక్‌కు గురయ్యాడు. అయితే ఈ ఘటనలో బాలికను హత్య చేయడానికి ముందు బాధితురాలిపై దుండుగుడు లైంగిక దాడికి యత్నించినట్లు తెలుస్తోంది. అయితే బాలిక ఎదురు తిరగడంతో.. నిందితుడు.. బాలికను కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలుస్తోంది. బాలిక నివాసం దగ్గర ఉన్న సీసీ కెమెరాల్లో యువకుడు బాధితురాలి ఇంట్లోకి వెళ్లిన దృశ్యాలు ప్రత్యక్షం అయ్యాయి. అతడు ఆ కుటుంబానికి దగ్గరి బంధువుగా పోలీసులు అనుమానిస్తున్నారు. త్వరలోనే అసలు నేరస్తుడిని పట్టుకుంటామని పోలీసులు అంటున్నారు.



# భట్టి, ఉత్తమ్, పొంగులేటి ఫోన్ల ట్యాపింగ్

సిఎం రేవంత్ రెడ్డి తన సీటుకు ఎసరు పెడతారోననే భయంతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమా ర్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల ఫోన్లను ట్యాప్ చే యిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కెటిఆర్ ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శక్రవారం ఆయన పర్యటించి ఇటీవల మృతి చెందిన మాజీ ఎంఎల్ఎ మదన్ లాల్ కుటుంబ సభ్యులను, మాజీ ఎంఎల్ ఎ రేగా కాంతారావు మాతృమూర్తి మరణం తో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈసందర్భంగా ఖమ్మం బి తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. సిఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థా యిలో ధ్వజమెత్తారు.ముగ్గురు మంత్రుల ఫోన్లే కాదు..ఇంకా అనేకమంది ఫోన్లను ట్యాపిం గ్ చేస్తున్నారని అన్నారు. ఒకపక్క బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వి చారణ చేయిస్తూనే ఎక్కడ తన సీటుకు ముప్పు వస్తుందనే భయంతో మంత్రుల ఫో న్లను కూడా ట్యాపింగ్ చేస్తున్నారని వ్యా ఖ్యానించారు. మంత్రుల ఫోన్లు ట్యాప్ చే యించడం నిజం కాదా ? దమ్ముంటే లైడిటెక్టర్ పరీక్షకు సిద్ధమా ? అని ప్రశ్నించారు.

## మేనల్లుడితో భార్య ఎఫైర్.. భర్త చూశాడని..

ఢిల్లీలోని ఉత్తమ్‌నగర్‌లో వివాహేతర సంబంధం విషాదానికి దారితీసింది. కరణ్ దేవ్ అనే వ్యక్తి అనుమానాస్పదంగా మరణించగా, మొదట అది కరెంట్ షాక్‌తో జరిగినదిగా భావించారు. అయితే పోలీసులు చేపట్టిన దర్యాప్తులో ఆయన భార్య తన మేనల్లుడితో ఎఫైర్ పెట్టుకోవడం కరణ్ చూడటం వల్ల అతనికి మత్తుమందులు ఇచ్చి హత్య చేసి కరెంట్ షాక్‌గా నమ్మించే ప్రయత్నం చేసినట్లు వెల్లడైంది. ప్రస్తుతం నిందితులపై కేసు నమోదు చేశారు.



# అందుకే.. భారత్ పై ఆంక్షలు విధించాం: అమెరికా

రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై ఆంక్షలు విధించారని వైట్ హౌస్ తెలిపింది. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మాస్కోపై ఒత్తిడిని తెచ్చేందుకే భారత్ పై ఆంక్షలు విధించినట్లు చెప్పారు."ఉక్రెయిన్ పై రష్యా యుద్ధాన్ని ముగించడానికి అధ్యక్షుడు తీవ్ర ప్రజా ఒత్తిడిని తెచ్చారు. ఇందుకోసం భారత్ పై ఆంక్షలు, ఇతర చర్యలను కూడా ట్రంప్ తీసుకున్నారు. ఈ యుద్ధాన్ని ముగించాలని తాను కోరుకుంటున్నానని ఆయన స్పష్టంగా చెప్పారు. అందుకే భారత్ పై చర్యలు తీసుకున్నామని.. ఇదొక పరిపాలనా వ్యూహం" అని లీవిట్ అన్నారు. కాగా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని.. వెంటనే దీనిని ఆపేయాలని ఇటీవల భారత్‌పై ట్రంప్ భారీగా అదనపు సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. రెండు సార్లు 25 శాతం చొప్పన మొత్తం 50 శాతం అదనపు సుంకాలను భారత్ పై విధించారు. తాము చెప్పినట్లు వినకపోతే.. ముందుముందు భారత వస్తువులపై మరిన్ని సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించారు. అంతేకాదు.. ప్రపంచ దేశాలల్లో భారత్ సుంకాలు అధికంగా ఉన్నాయని.. అందుకే వారితో తాము తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ట్రంప్ పేర్కొన్నారు.




# ఆసియా కప్‌కు భారత జట్టు ప్రకటన




పురుషుల ఆసియా కప్ కోసం భారత సెలెక్టర్లు పటిష్టమైన స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. అనుకున్నట్టే ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 15మంది బృందలో ఉన్నాడు. దాంతో, వర్క్‌లోడ్ కారణంగా ఈ మెగా టోర్నీలో బుమ్రాను ఆడిస్తారో? లేదో అనే వార్తలకు చెక్ పడింది.

మంగళవారం సూర్యకుమార్ యాదవ్ సారథిగా స్క్వాడ్‌ను ప్రకటించిన అనంతరం బుమ్రాపై చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత జట్టు ప్రధాన బౌలర్ అయిన బుమ్రా పెద్ద టోర్నమెంట్లలో కచ్చితంగా ఆడాల్సిందేనని స్పష్టం చేశాడు. వర్క్‌లోడ్ గురించి అడుగగా.. కచ్చితమైన ప్రణాళికలు ఏవీ లేవని సమాధానం దాటవేశాడు అగార్కర్. 'ఇంగ్లండ్ పర్యటనలో బుమ్రా అతడు మూడు మ్యాచులే ఆడాడు. సో అతడికి తగినంత విశ్రాంతి లభించిందని అనుకుంటున్నా. అతడిని టోర్నీ మొత్తం ఆడించాలా ? కీలకమైన మ్యాచ్‌లకే తీసుకోవాలా ? .. వంటి ప్రణాళికలు ఏవీ వేసుకోలేదు. ప్రస్తుతం ఫీజియో, జట్టు యాజమాన్యం బుమ్రాతో టచ్‌లో ఉన్నారు. ఆసియా కప్‌లో పెద్ద మ్యాచ్‌లకు అతడు అందుబాటులో ఉండాలని మేము కోరుకుంటున్నాం' అని అగార్కర్ వెల్లడించాడు. అంతేకాదు సంజూ శాంసన్ ఎంపికపై కూడా అగార్కర్ క్లారిటీ ఇచ్చాడు. 'టీ20లకు యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ఆడనందు వల్లనే సంజూకు అవకాశాలు వస్తున్నాయని చీఫ్ సెలెక్టర్ తెలిపాడు. టీ20 స్క్వాడ్ ఎంపిక సమయంలో ఐపీఎల్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటాం. అయితే.. అంతర్జాతీయంగా వన్డే, టెస్టు సిరీస్‌లు ఉండడంతో యశస్వీ, గిల్ పొట్టి ఫార్మాట్‌కు అందుబాటులో ఉండడం లేదు. అభిషేక్ ఫామ్ దృష్ట్యా అతడిని పక్కన పెట్టడం అసాధ్యం' అని అగార్కర్ పేర్కొన్నాడు.

ఆసియా కప్ స్క్వాడ్ : సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), రింకూ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

# స్వల్ప నష్టాల్లో స్టాక్ మార్కెట్ ప్రారంభం

దేశీయ మార్కెట్లు నష్టాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. బుధవారం ఉదయం 9.19 సమయంలో సెన్సెక్స్ 108 పాయింట్లు నష్టపోయి 81,536, నిఫ్టీ 33 పాయింట్లు కుంగి 24,947 వద్ద కొనసాగుతున్నాయి. జ్యువెలర్స్, మాక్స్ ఎస్టేట్, గెలాక్సీ సర్ఫాక్ట, పీఎన్ గాడ్గిల్ లాయిడ్స్ మెటల్స్ లాభాల్లో ఉన్నాయి. నజరా టెక్నాలజీస్, డెల్టాకార్ప్, సీఎస్‌బీ బ్యాంక్, పవర్ మెక్ ప్రాజెక్ట్స్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నాయి.

